
సభలో గులాబీ జెండాతో బీఆర్ఎస్ అభిమాని


ఉత్సాహంతో అభివాదం చేస్తున్న ప్రజలు


సభలో ఈల వేస్తూ యువకుడి కేరింత


సభలో గులాబీ జెండాలు ఊపుతూ సెల్ఫీ తీసుకుంటున్న మహిళలు

- పార్టీ అధినేత, సీఎం కేసీఆర్‌కు ప్రజల జేజేలు
- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపుతో దండులా కదలివచ్చిన సకల జనులు
- గులాబీ వనాన్ని తలపించిన పరకాల నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభ
- ఏపూరి సోమన్న ఆటాపాటకు పులకించిన జనం
- సభ దిగ్విజయవంతం.. బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం

## బీఆర్ఎస్ సభలో ప్రభంజనం

# పరకాల పులకింత..


జనంతో పోటెత్తిన పరకాల ప్రజా ఆశీర్వాద సభ




పరకాల ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి, వేదికపై మంత్రి సత్యవతిరాథోడ్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూదనాచారి, బస్వరాజు సారయ్య,

పరకాల పట్టణంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ హోరెత్తింది. నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసింది. నడికూడ, పరకాల, ఆత్మకూరు, గీసుగొండ, సంగెం, దామెర మండలాల నుంచి వేలాదిగా ప్రజలు, అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు దండులా తరలిరావడం కనిపించింది. పరకాల పట్టణంలోని పలు వార్డుల నుంచి కౌన్సిలర్ల ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు డప్పు చప్పుళ్లు, ఊరేగింపులతో ర్యాలీగా సభకు చేరుకున్నారు. సీఎం కేసీఆర్ రాక ముందు ఏపూరి సోమన్న కళా బృందం పాడిన పాటలతో సభకు వచ్చిన వారు ఉర్రూతలూగారు. సీఎం కేసీఆర్ హెలికాప్టర్‌లో రాగానే సభకు హాజరైన వారు కేరింతలతో ఆయనకు స్వాగతం పలికారు. కేసీఆర్ ప్రసంగిస్తున్నంత సేపు ఆసక్తిగా విన్నారు. రైతుబంధు కావాల్నా వద్దా అని అడిగినప్పుడు సభికులు పెద్ద ఎత్తున 'కావాలి' అనడంతో ఇకపై 10వేలు కాదు, 16వేలు రైతుబంధు ద్వారా అందిస్తామని చెప్పడంతో పెద్ద ఎత్తున కేరింతలు, చప్పట్లతో మద్దతు తెలిపారు. చివరలో ముస్లింలను ఉద్దేశించి కేసీఆర్ ఉర్దూలో మాట్లాడడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. కాగా ప్రాంగణం సరిపోకపోవడంతో సభకు వచ్చిన చాలామంది రోడ్డుపైనే కిలోమీటరు మేర బారులు తీరి కనిపించారు. పిల్లల నుంచి వృద్ధుల దాకా తరలివచ్చారు. సభ ముగిసిన అనంతరం కార్యకర్తలు వేదిక ఎదుట విజయోత్సాహంతో డ్యాన్స్ చేశారు. సీఎం కేసీఆర్‌కు వీడ్కోలు పలికి తిరిగి వస్తున్న ఎమ్మెల్యే చల్లాను ప్రజలు చుట్టుముట్టి అభినందనలు తెలిపారు. దగ్గరగా ఉండి తమ ఫోన్లలో ఫొటోలు తీసుకున్నారు. సభకు హాజరైన వారికి, విజయవంతం చేసిన కార్యకర్తలకు ఎమ్మెల్యే చల్లా కృతజ్ఞతలు తెలిపారు.

*– పరకాల/నడికూడ/ఆత్మకూరు/దామెర, నవంబర్ 17*


సభలో కళాకారులతో కలిసి ఏపూరి సోమన్న ఆటాపాట


హెలికాప్టర్‌లో వస్తున్న కేసీఆర్‌కు అభివాదం చేస్తున్న ప్రజలు


పరకాల సభకు దండులా కదలివస్తున్న జనం


సభ విజయవంతం కావడంతో వేదిక వద్ద ఉత్సాహంగా స్టెప్పులు వేస్తున్న గులాబీ శ్రేణులు